సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్

వనమహోత్సవ లక్ష్యాన్ని నెరవేర్చాలి

అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్

జనగామ, జూలై 15 (నమస్తే తెలంగాణ) : వన మహోత్సవంలో భాగంగా లక్ష్యాల వారీగా ఆయా శాఖల అధికారులు మొక్కలు నాటాలని అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్ ఆదేశించారు. సోమవారంకలెక్టరేట్‌లో ఆయా శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మానవాళి మనుగడకు మొక్కలు ఎంతో కీలకమన్నారు. 2024-25 సంవత్సరానికి జిల్లాలో మొత్తం 2,627,800 మొక్కలను నాటాలని ఆయన కోరారు. దీనికి సంబంధించిన యాక్షన్ ప్లాన్‌ను రూపొందించుకోవాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు, వనమహోత్సవ లక్ష్య సాధనకు ప్రతి ఒక్కరూ సహకారం అందించాలన్నారు. తద్వారా రాష్ట్రంలోనే జిల్లాను అగ్ర స్థానంలో నిలుపాలని ఆయన కోరారు. సమావేశంలో ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జంగా రాఘవరెడ్డిని కలిసిన కాంగ్రెస్ శ్రేణులు

దేవరుప్పుల, జూలై 15: తెలంగాణ రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన జంగా రాఘవరెడ్డిని హనుమకొండలోని ఆయన నివాసంలో సోమవారం కాంగ్రెస్ మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. వీరిలో రెడ్డిరాజుల కిష్టయ్య, కారుపోతుల యాకస్వామి, రెడ్డి రాజుల ఎల్లప్ప, రేగడి సోమన్న,ఆకుల సంతోష్, తోటకూరి మహేశ్, కారుపోతుల సురేశ్, చిలుకూరి ఉమేశ్, చింత శ్రీకాంత్, ఉప్పుల బాబు ఉన్నారు,



సమావేశంలో మాట్లాడుతున్న సీఐ శ్రీనివాస్‌యాదవ్

విద్యార్థులు సన్మార్గంలో పయనించాలి : సీఐ

రఘునాథపల్లి, జూలై 15: విద్యార్థులు వ్యసనాలకు దూరంగా ఉంటూ సన్మార్గంలో పయనించాలని జనగామ రూరల్ సీఐ శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. సోమవారం మండలంలోని వెల్ది మోడల్ స్కూల్‌లో విద్యార్థులతో అవగాహన సదస్సు నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. సెల్‌ఫోన్‌కు, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. దీనిపై ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని శ్రీనివాస్‌యాదవ్ పేర్కొన్నారు. విద్యార్థులు వ్యసనాలకు దూరంగా ఉండి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై దూదిమెట్ల నరేశ్ యాదవ్, పాఠశాల ప్రిన్సిపాల్ వాసం వెంకటేశ్వర్లు,, పీఈటీ రాజన్న పాల్గొన్నారు.

కస్తూర్బా పాఠశాలల్లో అధికారుల నిర్లక్ష్యం

బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు వంగ ప్రణీత్‌రెడ్డి

జనగామ, జూలై 15 (నమస్తే తెలంగాణ) : జిల్లాలోని జ్యోతిరావుపూలే, కస్తూర్బా పాఠశాలల్లో వసతులు కల్పించడంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, దీంతో విద్యార్థులకు బయటకు వెళ్తున్నారని బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు వంగ ప్రణీత్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఇప్పటికే జిల్లాలోని పెంబర్తి, నర్మెట పాఠశాలల్లో విద్యార్థులు అసౌకర్యాలతో ఇబ్బంది పడుతున్నట్లు వెల్లడైందన్నారు. ప్రతి పాఠశాలలో ముగ్గురు ఉపాధ్యాయులు పర్యవేక్షించాల్సి ఉందన్నారు. జిల్లాలో ఇటీవల జరిగిన ఘటనలను పరిశీలిస్తే సిబ్బంది సరిగా పని చేయడంలేదని, తనిఖీ చేయాల్సిన అధికారులు నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్నారని తెలుస్తున్నదన్నారు. ప్రతి పాఠశాలకు తల్లిదండ్రుల కమిటీ ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కరించేలా చూడాలని ప్రణీత్‌రెడ్డి కోరారు. జనగామ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న అనేక మంది టీచర్లు రియల్ ఎస్టేట్, ప్రైవేట్ చిట్టీల వ్యాపారం చేస్తూ విధులకు హాజరుకాకున్నా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవడంలేదన్నారు. పలు చోట్ల నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ పాఠశాలల్లో యూనిఫామ్స్, పాఠ్య,నోట్‌బుక్స్ విక్రయిస్తున్నా అధికారులు తనిఖీ చేయడం లేదన్నారు. దీనిపై పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★ వరంగల్ హైవేలోని ఆలేరు-కొలనుపాకలో ఓపెన్ ప్లాట్లు మరియు ఫార్మ్‌ల్యాండ్ ప్లాట్లు అమ్మబడును. సాగర్ హైవేలో ఇండస్ట్రియల్ ఏరియాగా అభివృద్ధి చెందుతున్న యాచారంనందు ఓపెన్ ప్లాట్లు కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్ & క్లియర్ టైటిల్. Ph: 7989747927.
NT-325882

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
JANGAON
9182777565
MAHABUBABAD
9182777557

మృతుడికి కుటుంబానికి ఆర్థిక సాయం

చిల్పూరు, జూలై 15 : మండలంలోని మల్కాపూర్‌కు చెందిన తౌటి లక్ష్మీనారాయణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మృతుడి కుటుంబం పేదరికంతో ఇబ్బందిపడుతున్న నేపథ్యంలో గ్రామస్తులు ఐక్యంగా ముందుకొచ్చి అండగా నిలిచారు. పలువురు ఫోన్ పే ద్వారా రూ.36 వేలు సేకరించి మృతుడి కుటుంబానికి సోమవారం అందించారు. కుటుంబానికి చేయూతనిస్తామని ఈ సందర్భంగా గ్రామస్తులు భరోసానిచ్చారు.

నర్మెటలో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

సీతారాంపురంలో చిన్నారులతో అంగన్‌వాడీ టీచర్లు

అక్కరాజుపల్లిలో మాట్లాడుతున్న వసంత

ప్రైవేట్‌కు దీటుగా చిన్నారులకు విద్యా బోధన

- అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం
- ర్యాలీల్లో ఐసీడీఎస్ అధికారుల వెల్లడి

నర్మెట, జూలై 15 : ప్రైవేట్ స్కూళ్లకు దీటుగా అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు విద్యా బోధన అందించడంతోపాటు పౌష్టికాహారం అందిస్తున్నామని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సునీతాదేవి అన్నారు. 'అమ్మ మాట-అంగన్‌వాడీ బాట'లో భాగంగా మండల కేంద్రంతో పాటు అమ్మాపురంలో సోమవారం అంగన్‌వాడీ సెంటర్లలోని చిన్నారులతో కలిసి టీచర్లు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సునీతాదేవి మాట్లాడుతూ ఈ నెల 15 నుంచి 20వ తేదీ వరకు 'అమ్మ మాట-అంగన్‌వాడీ బాట' కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. రెండు రోజులు మహిళా సంఘాలు, పాఠశాలల విద్యార్థులతో ర్యాలీలు, 18న ఇంటింటికీ వెళ్లి రెండున్నర సంవత్సరాల పిల్లలను గుర్తించి అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పింపు ఉంటుందన్నారు. 19న స్వచ్ఛ అంగన్‌వాడీ కేంద్రాలు, 20న సామూహిక అక్షరాభ్యాసం, ప్రీస్కూల్ ప్రాముఖ్యత, బాల్య సంరక్షణపై అవగాహన కల్పిస్తామని ఆమె వివరించారు.

లింగాలఘనపురంలో..

లింగాలఘనపురం : మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో సోమవారం అమ్మమాట-అంగన్‌వాడీ బాట ప్రారంభించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందిస్తున్నట్లు అంగన్‌వాడీ టీచర్లు తెలిపారు. చిన్నారులకు ఆట పాటలతో విద్యాభ్యాసం కొనసాగిస్తున్నట్లు వివరించారు. మండల కేంద్రంలో మండల వైద్యాధికారి కరుణాకర్ రాజు, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, అంగన్‌వాడీ టీచర్లు, కొడితాల రాణి, విజయలక్ష్మి, ఇందిర, విజయలక్ష్మి, చీటూరులో అంగన్‌వాడీ టీచర్లు పాషాబేగం, పద్మ తదితరులు పాల్గొన్నారు.

రఘునాథపల్లిలో..

రఘునాథపల్లి : అంగన్‌వాడీ కేంద్రాల ప్రాధాన్యతపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి జయంతి అన్నారు. మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన ర్యాలీలో అమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సరస్వతి, పాఠశాల హెచ్ఎం యాకయ్య, పంచాయతీ కార్యదర్శి కవిత, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

లింగాలఘనపురంలో అంగన్‌వాడీ టీచర్ల ర్యాలీ

దేవరుప్పలలో..

దేవరుప్పుల : అమ్మ మాట-అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఆయా గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు అన్వరున్నీసా, శ్రీదేవి మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందిస్తున్నామని తెలిపారు. అంగన్‌వాడీ టీచర్లు శోభ, సులోచన, అంజమ్మ, భాగ్య, రామతార, పద్మ, కనకలక్ష్మి, నిర్మల, ఉమ లక్ష్మి, ఆయా గ్రామాల పంచాయతీకార్యదర్శులు పాల్గొన్నారు.

తరిగొప్పలలో..

తరిగొప్పుల : అంగన్‌వాడీ కేంద్రాలను గర్భిణులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వసంత అన్నారు. మండల కేంద్రంతో పాటు సోలిపురం, అంకుషాపూర్, పోతారం, బొత్తల పర్రె, బొంతగట్టునాగారం,అబ్దుల్‌నాగారం,రుప్లాతండా, సోమ్లతండా, మరియపురం,అక్కరాజుపల్లిలో ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు అంజమ్మ, పింగిళి ఉమ, సంతోష, లక్ష్మి, గంగ, అండాలు, నాగపురి రాధ, వినోద, అనిత, సుజాత, రేణుక, మంజుల, భాగ్యలక్ష్మి, పుష్పలత, శాంతి, కనకరాజమ్మ, విజయ, కిష్టమ్మ పాల్గొన్నారు.

జనగామ రూరల్‌లో..

జనగామ రూరల్ : అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులను చేర్పించి వారి భవిష్యత్‌కు పునాది వేయాలని అంగన్‌వాడీ టీచర్లు ఎర్ర ఆశాలత, బీరెల్లి పద్మ తల్లిదండ్రులను కోరారు. సోమవారం మండలంలోని ఎల్లంలలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం అరుణ, పంచాయతీ కార్యదర్శి మహేందర్, కారోబార్ రమేశ్, ఆశకార్యకర్తలు భాగ్య లక్ష్మి, ప్రమీల, సీఏ కల్పన పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో..

స్టేషన్ ఘన్‌పూర్ : రెండున్నరేళ్లు నిండిన చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ దివ్య అన్నారు. శివునిపల్లిలో నిర్వహించిన ర్యాలీలో ఆమె మాట్లాడారు. చిన్నారులకు, గర్భిణులు, బాలింతలకు పోషకాహారం అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు అరుణ, అనురాధ, శోభ, ఉపేంద్ర, సరోజన, స్వరూప పాల్గొన్నారు.

జఫర్‌గఢ్‌లో..

జఫర్‌గఢ్ : మండలంలోని సాగరం, రఘునాథపల్లిలో అంగన్‌వాడీ కేంద్రాల చిన్నారులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమాల్లో రఘునాథపల్లి మాజీ ఎంపీటీసీ ఎడ్ల వెంకటస్వామి, పాఠశాల హెచ్ఎం సదాశివ రావు, అంగన్‌వాడీ టీచర్లు నారెల్లి సరస్వతి, గుండె సుగుణ, ఆయాలు ఎడ్ల రాజమ్మ పాల్గొన్నారు. సాగరంలో అంగన్‌వాడీ టీచర్లు యేరుప విజయరాణి, తాటికాయల నిర్మల పాల్గొన్నారు.

చిల్పూరులో..

చిల్పూరు : మండలంలోని పల్లగుట్ట, లింగంపల్లి, మల్కాపూర్, చిల్పూరు, నష్కల్, రాజవరం, చిన్నపెండ్యాల గ్రామాల్లో అంగన్‌వాడీ టీచర్లు, చిన్నారులు ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ దూలమ్మ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రజిత, రూప, రమాదేవి, విజయ, రజిత, రేణుక, అరుంధతి, రమ, శ్రీలత పాల్గొన్నారు.

పెండింగ్ డీఏల కోసం పెన్షన్‌దారుల ఆందోళన

కలెక్టరేట్ ఎదుట నల్లబ్యాడ్జిలతో నిరసన

జనగామ, జూలై 15 (నమస్తే తెలంగాణ) : రిటైర్డ్ ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ ప్రభుత్వ పెన్షన్‌దారులు సోమవారం కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిర్వహించారు. నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు. పెన్షన్‌దారుల జేఏసీ నాయకులు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన 5 శాతం ఐఆర్‌ను 20 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. పెన్షన్ దారులకు రాష్ట్ర స్థాయిలో డైరెక్ట రేట్‌ను ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ ఉద్యోగులు 61 ఏళ్లకు రిటైర్డు అవుతున్న నేపథ్యంలో ఆరోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకొని ప్రతి జిల్లాలో ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ వైద్యులతో మెరుగైన వైద్య సేవలందేలా చర్యలు తీసుకుని, ఉచితంగా మెడిసిన్‌ను అందించాలని డిమాండ్ చేశారు. ఆర్థిక అంశాల్లో భాగంగా రాష్ట్ర స్థాయిలో ఉన్న ఈకుబేర్‌ను వెంటనే ఎత్తివేసి డీటీవో స్థాయిలో ఉంచాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డు ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో చూపుతున్న నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఈనెల 30న రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా నుంచి ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో తరలి రావాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం కలెక్టరేట్ ఏవో రవీందర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు.

జనగామలోని కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిర్వహిస్తున్న పెన్షన్‌దారులు

రుణమాఫీకి మార్గదర్శకాల విడుదలపై హర్షం

బచ్చన్నపేట, జూలై 15 : రైతుల పంట రుణాల మాఫీకి రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేయడంతో కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి, జిల్లా నాయకులు జంగిటి విద్యానాథ్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం రైతుల పంట రుణాలు మాఫీ చేసేందుకు చర్యలు తీసుకుందన్నారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారని వివరించారు. రేషన్‌కార్డు కలిగి ఉన్న ప్రతి రైతుకు రూ.2 లక్షల రుణమాఫీ అమలు చేస్తారని వారు తెలిపారు. దీంతో వ్యవసాయదారులకు ఎంతగానో మేలు జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దిడ్డిగ రమేశ్, జంగిటి నరేశ్, కర్ర నరేశ్, ఆల్వాల ఎల్లయ్య, శ్రీనివాస్, రమేశ్, మసూద్, కనకయ్య పాల్గొన్నారు.

బెట్టింగ్ గేమ్స్‌తో అప్పుల పాలై

రైల్వే ఉద్యోగి ఆత్మహత్య

రఘునాథపల్లి, జూలై 15 : ఆన్‌లైన్ బెట్టింగ్ గేమ్స్‌కు అలవాటుపడిన ఓ రైల్వే ఉద్యోగి అప్పుల పాలై ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండల కేంద్రంలో సోమవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన ద్వాపర రాజు (38) నిడిగొండలో రైల్వే గేట్‌మెన్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. ఆన్‌లైన్ బెట్టింగ్ గేమ్స్‌కు అలవాటుపడి అప్పులపాలయ్యాడు. మానసికి వేదనతో యాకయ్య సోమవారం స్థానిక రైల్వేస్టేషన్‌కు చేరుకొని అందరూ చూస్తుండగానే రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. జీఆర్‌పీ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రాజు (ఫైల్)

విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకుని ముందుకెళ్లాలి

స్టేషన్ ఘన్‌పూర్, జూలై 15 : విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకుని ముందుకెళ్లాలని మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి అన్నారు. పదోతరగతి ఫలితాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు పైచదువుల కోసం సోమవారం ఆయన ఆర్థిక సాయం అందించారు. మండలంలోని తాటికొండలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. గ్రామానికి చెందిన మామిడి కల్యాణి టెన్త్‌లో మండల టాపర్‌గా నిలిచి బాసర ఐఐటీలో సీటు సంపాదించింది. నిరుపేద కుటుంబానికి చెందిన చాగంటి లింగయ్య, సునీత కూతురు అఖిల ఇంటర్ పూర్తి చేసి బీటెక్ చదివేందుకు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో చల్లా సుధీర్‌రెడ్డి రూ.10 వేలు, మామిడి కల్యాణికి రూ. 5వేలు సాయం అందించి సత్కరించారు. మరోవైపు అనారోగ్యంతో మృతి చెందిన సిరిగిరి వెంకటయ్య, రోడ్డు ప్రమాదానికి గురైన ముంత కొమురయ్యకు రూ. ఐదు వేల చొప్పున సాయం అందించారు. అనంతరం మాజీ వైస్ ఎంపీపీ సుధీర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ఉమాసుధీర్‌రెడ్డి దంపతులను గ్రామస్తులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ మారపాక రాములు, బర్మా రాజయ్య, ఉమ్మగోని రాజు, ఎడమ రమేశ్, నారదాసు కుమార్, గుండె యాదగిరి, మారపాక శ్రీనివాస్, తాటికొండ రమేశ్, అక్కనపల్లి వెంకటయ్య, కోరుకొప్పుల మహేందర్ గౌడ్, అక్కనపల్లి సాంబరాజు, చాగంటి, అజయ్ పాల్గొన్నారు.

చల్లా సుధీర్‌రెడ్డి దంపతులను సన్మానిస్తున్న గ్రామస్తులు

ఆటోడ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి : ఎస్సై

కొడకండ్ల, జూలై 15 : ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, డ్రైవింగ్ లైసెన్స్‌తోపాటు వాహనానికి సంబంధించిన ధృవీకరణ పత్రాలు కలిగి ఉండాలని ఎస్సై బండి శ్రావణ్‌కుమార్ కోరారు. మండలంలోని ఆటో డ్రైవర్లకు సోమవారం ఆయన కౌన్సెలింగ్ ఇచ్చారు. పరిమితికి మించి ప్రయాణికులను ఆటోలో తీసుకెళ్లొద్దన్నారు. ప్రయాణికులతో సత్ప్రవర్తనతో మెలగాలని ఆయన సూచించారు. ట్రాఫిక్ రూల్స్ పాటించి సహకరించాలని కోరారు.

ఆటో డ్రైవర్‌లకు కౌన్సెలింగ్ ఇస్తున్న ఎస్సై

సర్కారు స్కూళ్లలో విద్యార్థులకు వసతులు కల్పించాలి

కొడకండ్ల, జూలై 15 : మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కనీస వసతులు కల్పించాలని, ఖాళీ ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయాలని ఏబీవీపీ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు సోమవారం సంఘం మండల కన్వీనర్ సున్నపోజు ఉత్తేజ్ రాహుల్‌స్వామి తహసీల్దార్ అంజయ్యకు వినతిపత్రం అందించారు. ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడం లేదన్నారు. విద్యార్థుల సంఖ్యకు తగినట్లు ఉపాధ్యాయులు లేరని వివరించారు. ఇప్పటికైనా సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాయి, సురేశ్, రంజిత్ పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ఎడతెరిపిలేని ముసురుతో జలమయం

- జిల్లాలో పలుచోట్ల తేలికపాటి జల్లులు
- మెట్ట పంటలకు ఊపిరి

జనగామ రూరల్, జూలై 15 : మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం మోస్తరు వర్షం కురిసింది. దీంతో పత్తి, పెసర, వేరుశనగ పంటలకు ఊపిరి లభించింది. భారీ వర్షం కురవకపోవడంతో చెరువులు, కుంటల్లోకి పెద్దగా వరదలు రావడం లేదు. దీంతో వరినాట్లు వేసేందుకు రైతులు వేచి చూస్తున్నారు. మరోవైపు మోస్తరు వర్షంతో వడ్లకొండలోని పలు వార్డుల్లోని రోడ్లపై నీరు నిలిచింది. దీంతో వాహనదారులు, పాదాచారులు ఇబ్బందిపడుతున్నారు. అధికారులు పరిశీలించి రోడ్లపై గుంతలను పూడ్చివేయాలని పలువురు కోరారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి : మండలంలో ఎడతెరిపిలేని ముసురు కురిసింది. దీంతో మెట్ట పంటలకు ఎంతగానో ఉపయోగపడిందని రైతులు తెలిపారు. నార్లు పోసిన రైతులు నాట్లకు సిద్ధమవుతున్నారు. సోమవారం మండల కేంద్రంలో వారంతపు సంత జరగడంతో ఇక్కడికి వచ్చిన చుట్టుపక్కల గ్రామాల ప్రజలు వర్షంతో ఇబ్బందులు పడ్డారు. దీంతో సంతలో క్రయ విక్రయదారులకు గిరాకీ తగ్గిందని పలువురు తెలిపారు.

చిల్పూరులో..

చిల్పూరు : మండలంలో సోమవారం మోస్తరు వర్షం కురిసింది. దీంతో పత్తి, పెసర, జొన్న పంటలకు ఊపిరి లభించిందని రైతులు తెలిపారు. భారీ వర్షాలు లేకపోవడంతో జలాశయాల్లోకి నీరు చేరలేదు. దీంతో వరి నార్లు పోసిన రైతులు నాట్లు ఎప్పుడు వేయాలో అని ఎదురుచూస్తున్నారని ఆయా గ్రామాల రైతులు వివరించారు.

పాలకుర్తిలో వర్షంలో వెళ్తున్న పాఠశాల విద్యార్థులు

వడ్లకొండలో రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు

పిల్లలను పాఠశాలలో చేర్పించిన ఆపరేషన్ ముస్కాన్ బృందం

వలస కార్మికుల పిల్లలకు స్కూల్‌లో అడ్మిషన్లు

జనగామ, జూలై 15 (నమస్తే తెలంగాణ) : ఉపాధి కోసం వలస వచ్చిన పొరుగు రాష్ట్రాల కుటుంబాలకు చెందిన పిల్లలను సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు. ఆపరేషన్ ముస్కాన్ ఎక్స్ జనగామ డివిజన్ టీమ్ ఆధ్వర్యంలో అడ్మిషన్లు ఇప్పించారు. వివిధ పనుల కోసం ఉత్తరప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిషా రాష్ట్రాల నుంచి వచ్చిన వలస కార్మికుల కుటుంబాలకు చెందిన సుమారు 14 మంది పిల్లలు చదువు మానేసినట్లు ఆపరేషన్ ముస్కాన్ బృందం గుర్తించింది. దీంతో ఆయా కుటుంబాలకు కౌన్సెలింగ్ ఇచ్చి వారిలో ఏడుగురిని జిల్లా కేంద్రంలోని జడ్పీ హైస్కూల్‌లో వివిధ తరగతుల్లో చేర్పించారు. ఈకార్యక్రమంలో ఎస్సై తిరుపతి, సిబ్బంది బాలాజీ, హిదాయత్‌ఆలీ, విద్య, లక్ష్మి, డీడబ్ల్యూవో సిబ్బంది ప్రణయ్, రంజిత్ కుమార్, స్కోప్ ప్రాజెక్ట్ కో- ఆర్డినేటర్ మనోజ్‌కుమార్, తాబస్సుమ్, ఎంఎన్‌వో రాజేందర్, హెడ్మాస్టర్ శంకర్‌రెడ్డి , శ్రీనివాస్ పాల్గొన్నారు.

చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపాలి

బచ్చన్నపేట, జూలై 15 : చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపాలని అంగన్‌వాడీ టీచర్ ప్రేమలక్ష్మి కోరారు. సోమవారం మండల కేంద్రంలో చిన్నారులతో కలిసి ఐసీడీఎస్ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ప్రేమలక్ష్మి మాట్లాడుతూ చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందిస్తున్నట్లు తెలిపారు. ఆటపాటలతో కూడిన విద్య అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు.

ఆధార్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మహిపాల్‌రెడ్డి

నర్మెటలో ఆధార్ కేంద్రం పునఃప్రారంభం

నర్మెట, జూలై 15 : మండల కేంద్రంలోని తహసిల్ ఆఫీస్‌లో ఆధార్ కేంద్రాన్ని తహసీల్దార్ మహిపాల్‌రెడ్డి సోమవారం పునఃప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో నిర్వహించిన ఆధార్ కేంద్రాన్ని మధ్యలో నిలిపివేయడంతో మళ్లీ ప్రారంభించామని పేర్కొన్నారు. కొత్తగా ఆధార్ కార్డులు, మార్పులు, చేర్పుల కోసం ప్రజలు వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ యాదగిరి, ఆర్ఐ సాయిబాబా, ఆధార్ ఆపరేట్ రంజిత్, గణేశ్ పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులు దూరం

స్టేషన్ ఘన్‌పూర్, జూలై 15 : ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతోపాటు నీటి నిల్వ